# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు పత్రిక

సంపుటి :02  సంచిక :57  శనివారం  22-11-2025  పేజీలు:4  వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## తీవ్రమైన చలికి వసతి గృహాల్లో వణుకుతున్న విద్యార్థులు




క్రైమ్ కౌంటర్ న్యూస్ మిర్యాలగూడ టౌన్ తీవ్రమైన చలికి వసతి గృహాల్లో వణుకుతున్న విద్యార్థులు పట్టించుకోని ప్రభుత్వం.

పేద విద్యార్థులుగా పుట్టడం పాపమా ? ప్రభుత్వ నిర్లక్ష్యమా?
ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్

మిర్యాలగూడ. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నానుదేశించి ఎస్ఎఫ్ఐ.కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్ర రూపం దాల్చడంతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ,ఎస్టీ బీసీ ,సంక్షేమ వసతి గృహాలు మరియు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీ ,గురుకుల పాఠశాలలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల విద్యార్థినిలు సరైన సొంత భవనాలు లేక హాస్టల్ విద్యార్థులు గురుకుల విద్యార్థులు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ఉండే రూములకు తలుపులు లేక కిటికీలు రేక్కలు లేక వసతి పొందుతున్న విద్యార్థులు అనేకవస్థలు పడుతూ తీవ్రమైన చలికి వణికి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ ప్రభుత్వంతో మాట్లాడి ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉండే విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చలికి తట్టుకునే దుప్పట్లను రగ్గులు మరియు విద్యార్థులకు ఉన్ని స్వెటర్లు అందించే విధంగా ప్రభుత్వం స్పందించాలని అన్నారు .లేదంటే జిల్లా కలెక్టర్ గారి స్పెషల్ గ్రాంట్ తో గాని పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులను తీవ్రమైన చలి నుండి కాపాడాలని విద్యార్థుల తరఫున కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వసతి పోతుందే విద్యార్థులు43వేల మంది అందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.వసతి గృహాల్లో, గురుకులాల్లో, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు ఉదయం పూట చన్నిటిస్నానాలు చేయడం ద్వారా జలుబు దగ్గు జ్వరం బారానా విద్యార్థుల హాస్పిటల్ పాలవుతున్నారని అన్ని వసతి గృహాలు మరియు గురుకులాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల కువేడి నీటిని ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులందరికీ గత ప్రభుత్వ మాదిరిగా రగ్గులను స్వెటర్లను అందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్ కుర్ర సైదా నాయక్ వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్ అంజి సిపాయి రాజేష్ సాయి హనుమంతు నవీన్ సూర్య, సుబాని, బన్ని, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల/మహిళల భద్రత కోసం బస్టాండ్‌లో ప్రత్యక్ష పరిశీలన...




ప్రయాణికులుగా కలిసిన జిల్లా ఎస్పీ డి.జానకి - బాలికలతో భద్రతపై సమీక్ష...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: - హెల్ప్‌లైన్ నంబర్ల పంపిణీ, షీ టీమ్ పోస్టర్ల విడుదల ప్రజా భద్రత %-% పోలీసు బాధ్యత" కార్యక్రమం కొనసాగుతున్న సందర్భంలో జిల్లా ఎస్పీ డి.జానకి ఈరోజు మహబూబ్నగర్ ఆర్టీసీ బస్టాండ్ లో సాధారణ మహిళలా నడుచుకుంటూ ప్రత్యక్ష పరిశీలనలు నిర్వహించింది.స్కూల్, కళాశాలలు ముగిసే సమయానికి బస్టాండ్‌లో ఎక్కువగా బాలికలు, మహిళలు ప్రయాణాలు చేసే కారణంగా వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అనే దానిని నేరుగా తెలుసుకునేందుకు సాధారణ ప్రయాణికురాలిలా వారి మధ్యలో వెళ్లి మాట్లాడింది. బస్టాండ్‌లో వేచి ఉన్న బాలికలతో, మహిళలతో వ్యక్తిగతంగా మాట్లాడి, ఎవరి నుండైనా వేధింపులు, అసౌకర్యాలు, అనుమానాస్పద ప్రవర్తన వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించింది.బాలికలు, మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. బస్టాండ్, పబ్లిక్ ప్రదేశాలలో చిన్న అసౌకర్యం కూడా పెద్ద సమస్యలా మారవచ్చు. ఎవరి వల్లైనా మీకు అసురక్షితంగా అనిపించినా, వెంటనే టోల్ 100 నెంబర్ లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 కి కాల్ చేయండి. పోలీసు శాఖ మీకు అండగా ఉంటుంది. మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నాము. మీలో ధైర్యం ఉండాలి, తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే ఆధారం. భయం పెట్టేవాళ్లే భయపడాలి. మీ భద్రత కోసం ప్రతి బస్, బస్టాండ్, రోడ్, పబ్లిక్ ఏరియాలో పోలీసు పర్యవేక్షణ కొనసాగుతుంది."పిల్లలు, ముఖ్యంగా బాలికలు చెయ్యాల్సింది ఒక్కటే %-% నిశ్శబ్దంగా భరించడం కాదు. ఎవరు అసౌకర్యంగా ప్రవర్తించినా వెంటనే తెలపాలి. మీరు ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. మిగతా వాటిని పోలీసులు చూసుకుంటారు. షీ టీమ్ ప్రత్యేకంగా మీ కోసం పనిచేస్తోంది.తదుపరి బస్టాండ్ ప్రాంగణంలో బాలికలు, మహిళలను ఉద్దేశించి భద్రతపై అవగాహన సందేశం ఇచ్చింది. మహిళల భద్రతలో సమాజం భాగస్వామ్యాన్ని పెంచుకోవాలంటే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.కార్యక్రమంలో షీ టీమ్ పోస్టర్లను బాలికల చేతుల మీదుగా విడుదల చేయించడం జరిగింది. ప్రజల్లో మహిళల భద్రతపై అవగాహన పెంచేందుకు పోలీసులు ఇలాంటి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విమెన్ పి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, షీ టీం, ఏ హెచ్ టి యు మరియు సురక్ష కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## 15 వ వార్షికోత్సవం సందర్భంగా...





క్రైమ్ కౌంటర్ న్యూస్ మిర్యాలగూడ టౌన్. పట్టణం ప్రకాష్ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ 15 వ వార్షికోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమం హెూమ కార్యక్రమం నిర్వహించారు. వార్డు ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహించారు అనంతరం స్వాములకు మరియు వార్డు ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించ జరిగింది. ఈ కార్యక్రమంలో బావడ్ల పాండు, బానవత్ రతన్ సింగ్, దేశిరాం నాయక్, ఆంగోతు చక్రీనాయక్. ఐలా వెంకన్న, రామావత్ మంగ్య నాయక్ తేలుకుంట్ల శేఖర్ రామారావు, మదనచారి ,జాను,మనుసూర్, రవీందర్, జంగయ్య, యాదగిరి,మరియు ఆంజనేయ స్వామి అయిన గురు స్వామి దశరథ అయ్యప్ప స్వాములు మరియు ఆంజనేయ స్వాములు ప్రకాష్ నగర్ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పాఠశాలలకు సంక్రాంతి సెలవులు..

తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులు జనవరిలో దాదాపు 6 రోజులు ఉండే అవకాశం ఉంది. తాజా అంచనాల ప్రకారం.. జనవరి 10 నుండి జనవరి 15, 2026 వరకు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ త్వరలో వెలువడనుంది. ఈ సెలవులు విద్యార్థులకు, ఉద్యోగులకు ఊళ్లకు వెళ్లడానికి.. కుటుంబ సభ్యులతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవడానికి అవకాశం కల్పిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంక్రాంతి సెలవులపై అంచనాలు పెరుగుతున్నాయి. పండుగ రోజులు సమీపిస్తుండటంతో.. ఎప్పటి నుంచి విద్యా సంస్థలకు సెలవులు ఉంటాయోనని విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగకు ఊళ్లకు ప్రయాణించేవారు రైళ్లు, బస్సుల టికెట్లను ఇప్పటి నుంచే బుక్ చేసుకుంటూ రద్దీని పెంచుతున్నారు. ఈ సెలవులు విద్యార్థులకు చదువు ఒత్తిడి నుంచి విరామం ఇచ్చి.. కుటుంబంతో నాణ్యమైన సమయాన్ని గడపడానికి అవకాశం కల్పిస్తాయి. తెలంగాణ విద్యాశాఖ సాధారణంగా సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ వంటి ప్రధాన రోజులను కలుపుకొని సెలవులను ప్రకటిస్తుంది. తాజా అంచనాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలో జనవరి 10 నుండి జనవరి 15, 2026 వరకు పాఠశాలలకు మరియు కళాశాలలకు సెలవులు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. దీని ప్రకారం.. విద్యార్థులకు దాదాపు 6 రోజుల సెలవులు లభించే అవకాశం ఉంది. ఈ ఆరు రోజుల సెలవుల విధానాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు అనుసరించడానికి సిద్ధమవుతున్నాయి. అయితే.. ప్రభుత్వం త్వరలో విడుదల చేయబోయే అధికారిక సెలవుల ప్రకటనలో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది. కొన్నిసార్లు ప్రభుత్వం అవసరాన్ని బట్టి సెలవులను ఒకటి లేదా రెండు రోజులు పెంచే అవకాశం కూడా ఉంది. కాబట్టి.. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వం ఇచ్చే తుది నోటిఫికేషన్ కోసం వేచి చూడటం మంచిది. సంక్రాంతి సెలవులతో పాటు, జనవరి నెల మధ్యలో విద్యార్థులకు మరిన్ని అదనపు సెలవులు కూడా లభించనున్నాయి. ముఖ్యంగా.. జనవరి 23న వచ్చే వసంత పంచమి (సరస్వతీ పూజ) సందర్భంగా.. అలాగే జనవరి 26న దేశవ్యాప్తంగా నిర్వహించే గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూడా పాఠశాలలకు సెలవులు ఉంటాయి. ఈ సెలవులను విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి.. పండుగ సంప్రదాయాలను తెలుసుకోవడానికి సద్వినియోగం చేసుకోవచ్చు. సంక్రాంతి అనేది తెలుగు ప్రజల సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన పండుగ. ఈ పండుగను ప్రధానంగా మూడు రోజుల పాటు అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి పండుగకు జనవరి 10 నుండి జనవరి 18, 2026 వరకు పాఠశాలలకు మొత్తం 9 రోజుల సెలవులు ఉంటాయి.



# ఎట్టకేలకు ఆ రహదారి పనులు ప్రారంభం..



తాండూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న గుంతల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. రహదారులు, భవనాల శాఖ అధికారులు ఈ రోడ్డు మరమ్మతులు, పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. మె-త్తం 40 కిలోమీటర్ల పొడవునా పనుల కోసం రూ.48.80 కోట్లు కేటాయించారు. పట్టణంలోని రెండు కిలోమీటర్ల మేర వరద నిలిచే ప్రాంతంలో సిమెంటు రోడ్డును (రూ.5 కోట్లు) నిర్మిస్తున్నారు. మిగిలిన మార్గానికి రూ.43.80 కోట్లతో ప్యాచ్ వర్కులు, పూర్తిస్థాయి తారు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులన్నీ రెండు నెలల్లో పూర్తి చేస్తామని తాండూరు ఇన్‌ఛార్జి డీఈఈ శ్రవణ్ కుమార్ తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని తాండూరు పట్టణం నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న గుంతలు, గోతులతో వాహనదారులు పడుతున్న కష్టాలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. రహదారులు, భవనాల శాఖ (ర.భ.శాఖ) అధికారులు ఈ కీలకమైన మార్గానికి మరమ్మతులు, పునర్నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు. ముఖ్యంగా.. తాండూరు పట్టణ పరిధిలోని మొదటి రెండు కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా పాడైపోయి, తారు లేచిపోయి.. కేవలం కంకర మాత్రమే మిగిలి ఉండేది. ఈ ప్రాంతంలో గత మూడేళ్లుగా వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు రోడ్డుపైకి చేరడంతో.. రోడ్డు పూర్తిగా గోతులమయంగా మారిపోయింది. దీంతో వందల కొద్దీ వాహనదారులు, వ్యాపారులు, ఉద్యోగులు మరియు విద్యార్థులు ప్రయాణించే ఈ మార్గంలో రాకపోకలు నరకప్రాయంగా మారాయి. అర గంటలో వెళ్లాల్సిన ప్రదేశానికి గంట సమయం పట్టేదని వాహనదారులు వాపోతున్నారు. ఈ తీవ్ర సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ర.భ.శాఖ అధికారులు ఒక ప్రణాళికను రూపొందించారు. తాండూరు ప్రారంభంలో.. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న రెండు కిలోమీటర్ల మార్గాన్ని అత్యంత పటిష్టమైన సిమెంటు కాంక్రీటు రోడ్డుగా (సీసీ రోడ్డు) మార్చుతున్నారు. ఈ పనులకు అంచనా వ్యయం రూ.5 కోట్లుగా నిర్ధారించారు. ఇక పట్టణాన్ని దాటిన తర్వాత హైదరాబాద్ వైపు మిగిలిన 38 కిలోమీటర్ల ప్రధాన రహదారిపై ఏర్పడిన గోతులు, గుంతలను పూడ్చేందుకు.. అలాగే పూర్తిస్థాయిలో తారు రోడ్డును పునర్నిర్మించేందుకు రూ.43.80 కోట్లు కేటాయించారు. ఈ నిధులు మొత్తం రహదారి నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. మొత్తంగా ఈ 40 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ, పునరుద్ధరణ కోసం ప్రభుత్వం దాదాపు రూ.48.80 కోట్లు ఖర్చు చేయనుంది. దీంతో హైదరాబాద్ వెళ్లే వారికి ప్రయాణ సమయం భారీగా తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ పనుల పురోగతిపై తాండూరు ఇన్‌ఛార్జి డీఈఈ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు మరమ్మతులను వేగవంతం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తైన వెంటనే.. హైదరాబాద్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చే ప్యాచ్ వర్కులను 20 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ముఖ్యంగా.. తక్షణమే రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయడమే తమ మొదటి ప్రాధాన్యత అని అన్నారు.

# పర్యాటకులకు శుభవార్త..




ప్రకృతి ప్రేమికులకు, పర్యాటకులకు తెలంగాణ పర్యాటక శాఖ శుభవార్త చెప్పింది. నల్లమల అడవుల అందాల మధ్య కృష్ణా నదిలో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణం ఈనెల 22 నుంచి తిరిగి ప్రారంభం కానుంది అని ప్రకటించింది. 6 గంటల పాటు.. 110 కిలోమీటర్ల ఈ ప్రయాణంలో అద్భుతమైన ప్రకృతి దృశ్యాలను ఆస్వాదించవచ్చు. టికెట్ ధరలు, ప్రయాణ వివరాలు వెల్లడించింది. అలానే మరింత సమాచారం కోసం కాంటాక్ట్ కావాల్సిన ఫోన్ నంబర్, వెబ్‌సైట్ వివరాలు ఇక్కడ పచ్చని ప్రకతి మధ్యలో.. గుట్టలు, కొండలను చుట్టేస్తూ.. చల్లగాలి ఒంటిని తాకుతుంటే.. పైన ఆకాశం.. కింద నీరు.. కనుచూపు మేర పచ్చదనం.. వీటన్నింటిని చూస్తూ నెమ్మదిగా సాగే బోటు ప్రయాణం.. ఆహా ఇది కదా స్వర్గం అనిపిస్తుంది ప్రకృతి ప్రేమికులకు. మరి మన తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి అనుభూతి పొందాలంటే.. సాగర్ నుంచి శ్రీశైలం బోటులో వెళ్లాల్సిందే. పర్యాటక శాఖ ఈ బోట జర్నీని మళ్లీ తిరిగి ప్రారంభించబోతున్నట్లు ప్రకటించింది. ఆ వివరాలు.. తెలంగాణ టూరిజం బోర్డ్ పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులకు సూపర్ న్యూస్ చెప్పింది. నల్లమల అడవుల అందాల మధ్య, కృష్ణా నదిలో బోటులో ప్రయాణించాలనుకునే వారికి ఎగిరి గంతేసే వార్త అని చెప్పవచ్చు. నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు కొనసాగే లాంచీ ప్రయాణాన్ని ఈ నెల 22 నుంచి తిరిగి ప్రారంభించబోతున్నట్లు తెలంగాణ పర్యాటక శాఖ ప్రకటించింది. ఈ బోటు జర్నీ నల్లమల అటవీ అందాలను దగ్గర నుంచి చూస్తూ.. కృష్ణా నది పరవళ్లను ఆస్వాదించేలా సుమారు 6 గంటల పాటు సాగనుంది. సాగర్ నుంచి శ్రీశైలం మధ్య దూరం 110 కి.మీ. కాగా.. బోటులో ప్రయాణిస్తే.. ఆరు గంటల్లో చేరుకుంటారు. బోటులోనే ప్రయాణికులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తారు. కృష్ణా నది మధ్యలో.. బోటులో కూర్చుని.. భోజనానన్ని ఆస్వాదిస్తే వచ్చే కిక్కే వేరు అంటున్నారు పర్యాటకులు. తి ఏడాదిలానే ఈ సంవత్సరం కూడా తెలంగాణ పర్యాటక శాఖ.. లాంచీ జర్నీని తిరిగి ప్రారంభించబోతుంది. నవంబర్ 22 నుంచి ఈ జర్నీ ప్రారంభం కాబోతుంది. దీనిలో భాగంగా నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు లాంచీలో వెళ్లి రావడానికి పెద్దలకు అయితే రూ.3,250, పిల్లలకు ర.2,600 టికెట్ ధరగా నిర్ణయించారు. అలా కాకుండా కేవలం సాగర్ నుంచి శ్రీశైలం వరకు వెళ్లడానికి మాత్రమే అయితే పెద్దలకు 2,000 రూపాయలు, పిల్లలకు 1,600 రూపాయలు టికెట్ ధరగా తెలంగాణ పర్యాటక శాఖ నిర్ణయించింది. ఈ లాంచీ ప్రయాణం నాగార్జున సాగర్ నుంచి మొదలవుతుంది. ఆ తర్వాత నందికొండ మీదుగా.. ఏలేశ్వరం, సలేశ్వరం ప్రాంతాలను దాటుతూ.. తూర్పు కనుమలు, నల్లమల అందాలను తాకుతూ సాగుతుంది. ఈ నెల 22 నుంచి.. ప్రతి శనివారం టికెట్లు బుక్ చేసుకున్న వారిని బట్టి లాంచీ ప్రయాణం ప్రారంభమవుతుంది. ఈ బోటు జర్నీప్రతి వారం అందుబాటులో ఉండాలంటే.. సోమవారం నుంచి శుక్రవారం వరకు 100 టికెట్లు బుక్ చేసుకోవాలి. అప్పుడు ప్రత్యేకంగా సాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రయాణం పర్యాటకులకు ఎంతో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని అందిస్తుంది.

# మూడు భాషల్లో ఏడు సినిమాలు..



మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ నటన, సహజమైన అందంతో దక్షిణాదిలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. 2025లో మూడు భాషల్లో ఆమె నటించన ఆరు సినిమాలు రిలీజ్ కాగా. డిసెంబర్ 5న లాక్‌డౌన్ అనే మూవీ రిలీజ్ కానుంది. 'బైసన్' సినిమాలో నటించిన అనుపమ %-% ధ్రువ్ విక్రమ్ మధ్య ప్రేమ పుట్టిందని కోలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అయిన లిప్‌లాక్ ఫోటో ఈ రూమర్లకు మరింత బలం ఇచ్చింది. ఈ ఏడాది అనుపమకి బాగా కలిసొచ్చిందనే చెప్పాలి. మూడు భాషల్లో ఆమె నటించిన ఆరు సినిమాలు ప్రేక్షకుల్ని పలకరించాయి. మరోవైపు డిసెంబర్ 5న 'లాక్‌డౌన్' అనే చిత్రంతో మరోసారి ఆమె స్క్రీన్‌పై మెస్మరైజ్ చేసేందుకు వస్తోంది. అంటే 2025లో ఆమె నుంచి ఏకంగా ఏడు సినిమాలు వచ్చాయన్న మాట. ఒక ఇండస్ట్రీలోనే అవకాశాల కోసం తారలు ఆపసోపాలు పడుతుంటే అనుపమ మాత్రం తెలుగుతో పాటు తమిళం, మలయాళం చిత్రాల్లో వరుస సినిమాలు చేస్తూ ఔరా అనిపిస్తోంది. తెలుగులో పరదా, కిష్కింధపురి, తమిళంలో డ్రాగన్, బైసన్, మలయాళంలో జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, పెట్ డిటెక్టివ్ చిత్రాలు విడుదలయ్యాయి. వీటిలో కిష్కింధపురి, డ్రాగన్, బైసన్ చిత్రాలు మంచి విజయాలు అందుకున్నాయి. అనుపమ తెలుగులో ప్రస్తుతం శర్వానంద్ సరసన 'భోగి' చిత్రంలో నటిస్తోంది. ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానుంది. ఇలా సౌత్ ఇండస్ట్రీలో అన్ని భాషల్లోనూ నటిస్తున్న హీరోయిన్‌గా అనుపమ అరుదైన రికార్డు క్రియేట్ చేసింది. కోలీవుడ్‌లో ఇటీవల అనుపమ పేరు హాట్ టాపిక్‌గా మారింది. స్టార్ హీరో విక్రమ్ కుమారుడు ధ్రువ్ విక్రమ్ తో ఆమె ప్రేమలో ఉందనేది కోలీవుడ్‌లో పెద్ద చర్చగా మారింది. ధ్రువ్ విక్రమ్ 'ఆదిత్య వర్మ'తో నటుడిగా ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత తన తండ్రితో కలిసి 'మహాన్' చిత్రంలో మెప్పించాడు. ఇటీవల మారి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'బైసన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు.

# 'అరుంధతి'గా 'ఆంధ్రా కింగ్ తాలూకా' హీరోయిన్..



రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలూకా' నవంబర్ 27న విడుదల కానుంది. ఇందులో మహాలక్ష్మిగా నటించిన భాగ్యశ్రీ బోర్సే, తన పాత్రకు వస్తున్న రెస్పాన్స్‌పై సంతోషం వ్యక్తం చేసింది. పల్లెటూరి అమ్మాయి పాత్ర కథలో కీలకమని, ప్రేక్షకులు ఈ పాత్రను తప్పకుండా గుర్తుంచుకుంటారన్నారు. రెండు సినిమాలతోనే వచ్చిన అభిమానాన్ని అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో అరుంధతి తరహా పాత్రలు చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేసింది. రామ్%-%భాగ్యశ్రీ జంట ఈ సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆమె తెలిపింది. రామ్ పోతినేని హీరోగా వస్తున్న చిత్రం ' ఆంధ్రా కింగ్ తాలూకా 'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. టీజర్, ట్రైలర్‌తోనే యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. రామ్ కెరీర్‌లో మరో వైవిధ్యమైన పాత్రగా కనిపించబోతున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే కూడా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే క్యారెక్టర్‌తో ప్రేక్షకుల్లో పెద్ద ఇంపాక్ట్ చేయబోతున్నట్టు తెలుస్తోంది. మూవీ ప్రమోషన్లలో భాగంగా హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన భాగ్యశ్రీ, తన పాత్ర విశేషాలు, షూటింగ్ అనుభవాలు, ప్రేక్షకుల నుంచి లభిస్తున్న అపూర్వమైన స్పందన గురించి వివరించారు. "ఈ సినిమాలో పర్ఫార్మెన్స్ ప్రాధాన్యత ఉన్న రోల్‌లో నటిస్తున్నారు. ప్రేక్షకులు నాలో ఉన్న నటిగా సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సాహం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ చిత్రంలో ఆమె మహాలక్ష్మి అనే పాత్రలో కనిపించబోతున్నా. పల్లెటూరి నేపథ్యంతో, హృదయానికి హత్తుకునే ప్రేమకథలో మహాలక్ష్మి పాత్ర చాలా ముఖ్యమైంది. మీరు సినిమా చూస్తే ఈ క్యారెక్టర్ ఎంత అందంగా రాయబడిందో, దాని ప్రాముఖ్యత ఏమిటో అర్థం అవుతుంది. ఆడియన్స్ ఈ పాత్రను తప్పకుండా గుర్తుంచుకుంటారు" అని భాగ్యశ్రీ చెప్పింది. తెలుగులో రెండు సినిమాలతోనే విపరీతమైన అభిమానాన్ని సంపాదించుకున్న ఆమె ఈ



లవ్ స్టోరీలో ప్రేక్షకులు తనను ఇంకా ఎక్కువగా అభిమానిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. "అభిమానం అనేది ఒక గొప్ప భావోద్వేగం. ఎలాంటి పరిచయం లేకపోయినా ఒక నటిని ఈ స్థాయిలో ప్రేమించడం, గౌరవించడం ఎంతో గొప్ప విషయం. రెండు సినిమాలతోనే నన్ను తెలుగమ్మాయిగా భావించి ఇంత ప్రేమ చూపించడమంటే నిజంగా గొప్ప విషయమే. నేను ఈ ప్రేమకు తగిన ప్రతిస్పందన ఇచ్చేలా మంచి పాత్రలు చేస్తూ విలక్షణ నటిగా నిరూపించుకోవాలని ఉంది" అని తెలిపింది. భవిష్యత్తులో అనుష్క చేసిన 'అరుంధతి'లాంటి పవర్‌ఫుల్ రోల్స్ చేయాలన్న కోరిక ఉంది' అని తన మనస-ులో మాట బయటపెట్టింది. 'ఆంధ్రా కింగ్ తాలూకా' కథలో ప్రేమ, భావోద్వేగాలు, గ్రామీణ వాతావరణం, సంగీతం అన్నీ అద్భుతంగా ఉంటాయని భాగ్యశ్రీ చెప్పుకొచ్చింది. కాలేజీ అమ్మాయిగా నటించిన తన పాత్ర, రామ్ పోషించిన సాగర్‌తో ప్రేమలో పడే విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నమ్మకం వ్యక్తం చేసింది. ఈ ప్రేమకథలోని స్వచ్ఛతే తనకు చాలా బాగా నచ్చిందని తెలిపింది. నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో ఈ జంట స్క్రీన్ కెమిస్ట్రీ ఎలా మెప్పిస్తుందో చూడాలి.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com